క్లుప్తంగా

చర్మకారులకు చేయూత



చర్మకారులకు ముడిసరుకు, పరికరాలు అందచేస్తున్న గుత్తి శ్రీధర్, డాక్టర్ సుబ్బారెడ్డి

కనిగిరి రూరల్: మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఇస్కాన్ ఇంటర్నేషనల్ సభ్యుడు, మానవతా సంస్థ అధ్యక్షుడు గుత్తి శ్రీధర్, గౌరవాధ్యక్షుడు మార్కాపురం ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి చేతుల మీదుగా చర్మకారుల జీవనోపాధికి బుధవారం ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా గుత్తి శ్రీధర్, డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రోడ్డు పక్కన కూర్చొని జీవించే 12 మంది చర్మకారులకు తమ సొంత నిధులతో వారి జీవనోపాధికి ముడి సరుకులు, పరికరాలు ఒక్కొక్కరికి సుమారు రూ.5 వేల చొప్పున అందజేసినట్లు తెలిపారు. సంస్థ ప్రతినిధులు సోమిశెట్టి శ్రీనివాసులు, పసుపులేటి అరుణోదర్, మాంటిస్సోరి పిచ్చిరెడ్డి, ఉమాకాంత్, కేవీ రమణారెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

పీసీపల్లి: సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్సై కోటయ్య అన్నారు. మండలంలోని ప్రముఖులతో బుధవారం సమావేశం నిర్వహించారు. పండుగలను పురస్కరించుకొని గ్రామాల్లో కోడిపందేలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సొంత నిధులతో పారిశుధ్య పనులు

కనిగిరి రూరల్: పట్టణంలోని 18వ వార్డులో వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి తన సొంత నిధులతో బుధవారం పారిశుధ్య చర్యలు చేపట్టారు. మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉండటంతో వార్డుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిలిచాయి. దీంతో ప్రజలు అసౌకర్యానికి, ఇబ్బందులకు గురి కాకుండా తక్షణ చర్యగా వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి ప్రవేటు వ్యక్తులను పెట్టి వార్డులో, స్కూల్ జోన్స్ ఏరియాలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు షేక్.బుజ్జి

సీఎస్‌పురం(పామూరు): విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాని వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, కదిరి బాబూరావు వ్యవసాయ, ఉద్యానవన కళాశాలల డీన్‌లు డాక్టర్ ఎన్.త్రిమూర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్ అన్నారు. మండలంలోని కోవిలంపాడు సచివాలయంవద్ద బుధవారం జాతీయ సేవాపథకం ముగింపు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని కదరి బాబూరావు వ్యవసాయ, ఉద్యానవన కళాశాలల విద్యార్థులు 5 రోజులుగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమ కన్వీనర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జనార్దన్ ఆధ్వర్యంలో కోవిలంపాడు గ్రామాన్ని దత్తత తీసుకుని విద్యార్థులు చేసిన సేవాకార్యక్రమాలు కొనియాడదగినవన్నారు.

క్షేత్రస్థాయిలోనే అన్య పదార్థాలు తొలగించాలి



క్యూరింగ్ పొగాకును పరిశీలిస్తున్న అధికారులు

పొన్నలూరు: పొగాకులోని అన్య పదార్థాలను క్షేత్రస్థాయిలోనే రైతులు గుర్తించి తొలగించాలని పొగాకు బోర్డు వేలం నిర్వాహణాధికారి చైన్ రామ్ మీనా సూచించారు. మండలంలోని ముప్పాళ్ల, శింగరబొట్లపాలెం, వెల్లటూరు గ్రామాల్లో బుధవారం క్యూరింగ్, గ్రేడింగ్ విధానంపై రైతులకు అవగాహన కల్పించి పొగాకు తోటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ వెంకటేష్, పొగాకు బోర్డు అధికారులు రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ బృందం తనిఖీలు

పొదిలి: విద్యుత్ అక్రమంగా వినియోగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ ఈఈ ఎస్‌డీ కరీం హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ విజిలెన్స్ ఈఈ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 45 బృందాలు దాడులు నిర్వహించాయి. 3621 గృహ సర్వీసులు, 113 వాణిజ్య సర్వీసులను తనిఖీలు చేసినట్లు అధికారులు చెప్పారు. 33 సర్వీసులు అధిక లోడు ఉపయోగిస్తున్నట్లు గుర్తించి రూ.1.77 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. అక్రమంగా విద్యుత్ వినియోగించుకుంటున్న 9 సర్వీసులను గుర్తించి రూ.లక్ష జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. తనిఖీల్లో డీఈఈ శ్రీనివాసరెడ్డి, దర్శి డివిజన్ డీఈలు, ఏఈలు, విజిలెన్స్ డీఈ, ఏఈ పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటండి

వెలిగండ్ల: ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలని ఎంపీపీ రామన మహాలక్ష్మి, ఎంపీడీఓ టి. సుకుమార్ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా సంబరాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీపీ రామన మహాలక్ష్మి మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి రాష్ట్రస్థాయిలో తగిన గుర్తింపు తీసుకొని రావాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఎంపీడీఓ టి.సుకుమార్, తహసీల్దార్ ఎస్ వాసు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతి రెడ్డి, ఎంఈఓ దాసుప్రసాద్, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): ఆడుదాం ఆంధ్ర పోటీలతో గ్రామీణ ప్రజల క్రీడా సత్తా వెలుగులోకి వస్తుందని తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి క్రికెట్ పోటీలను బుధవారం వారు ప్రారంభించారు. జెడ్పీహెచ్ఎస్ నుంచి ప్రధాన వీధుల్లో ఆడుదాం ఆంధ్రా ర్యాలీ నిర్వహించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఎంఈఓ జె.ప్రసాదరావు, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, నారాయణస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, టీయూసీ చైర్మన్ మేకల బాలు యాదవ్, రాగసాని పుల్లయ్య, పీఎస్‌లు రాంప్రసాద్, జి.వాణి, దుర్గాప్రసాద్, పులి చంద్రశేఖర్, పీడీలు, పలువురు నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పామూరు: క్రీడల్లో సత్తా చాటేందుకు ఆడుదాం ఆంధ్రా ఒక వేదిక కావాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగాసాని హుసేన్‌రెడ్డి అన్నారు. పామూరుతోపాటు మండలంలోని మార్కొండాపురంలో జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అధ్యక్షతన ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి ఆటల పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ మండల స్థాయి పోటీలను వారు ప్రారంభించారు. ముందుగా పామూరులో సచివాలయం వద్ద నుంచి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, ఎంఈఓ జి.కరుణకుమారి, ఏఎంసీ వైస్ చైర్మన్ సెంట్రింగ్‌చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా రెండో విడత పోటీలను మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ కె.లలితలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. 14 సచివాలయ పరిధిలోని టీంలకు రెండో విడత మొదటి రోజు వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, ఏఓ క్రిష్టారావు, ఎంఈఓ ఎస్.రమణయ్య, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, గృ హసారథులు కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ క్రీడాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరిగే క్రీడల్లో క్రీడాకారులు రాణించి ఉజ్వల భవిష్యత్ పొందాలని ఆకాంక్షించారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ క్రీడాకారులు ఆడుదాం ఆంధ్ర పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు దాసరి మురళీ కృష్ణా, సయ్యద్ రిజ్వానా ఖాలక్, కోఆప్షన్ సభ్యుడు గూడూరి అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరచాలి

టంగుటూరు: క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనపరచాలని డిప్యూటీ కలెక్టర్, కొండపి నియోజకవర్గ ప్రత్యేకాధికారి నారదముని ఆకాంక్షించారు. బుధవారం వల్లూరు జెడ్పీ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రికెట్ పోటీలను నారదముని, టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఎంఈఓ చెంచుపున్నయ్య ప్రారంభించారు. క్రీడా కిట్లు పంపిణీ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆటల పోటీలను కొనసాగించారు. కార్యక్రమంలో వల్లూరు పంచాయతీ కార్యదర్శి సర్వకుమార్, పీడీ వెంకట్రావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వల్లూరులో మర్లపాడు వీఎస్‌సీసీ టీం, కందులూరు టీం మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించగా మర్లపాడు జట్టు విజయం సాధించింది.

మర్రిపూడి: ఆటల్లో గెలుపు ఓటములు సహజమేనని, అయితే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఎంపీడీఓ ఎస్.సుదీప పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ షుకూర్, జూనియర్ అసిస్టెంట్ రాఫా, పంచాయతీ కార్యదర్శి శ్రీను, పీఈటీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీసీపల్లి: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆర్డీఓ జాన్ ఇర్విన్ అన్నారు. ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలను పీసీపల్లి, పెరయిర్లపాడు గ్రామాల్లో నిర్వహించారు. మండలస్థాయి పోటీలు నిర్వహించారు. పోటీలను ఆర్డీఓ ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడాకారులు బాగా రాణించి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఎంఈఓలు సంజీవ్, శ్రీనివాసరావు, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, బొర్రారెడ్డి ఉన్నారు.

పొన్నలూరు: పొన్నలూరులో బుధవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కల్పన, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, హెచ్ఎం వెంకట్రావు, పీడీ చిరంజీవిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి హరినారాయణ పాల్గొన్నారు.

సింగరాయకొండ: ఆడుదాం-ఆంధ్రా మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ షేక్ జమీ ఉల్లా ప్రారంభించారు. ఎంపీడీఓతోపాటు డిప్యూటీ తహశీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు షటిల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ పోటీల్లో సింగరాయకొండ గ్రామ సచివాలయం-3 జట్టు విజేతగా నిలిచింది. ఎంఈఓ బి.శివన్నారాయణ, పీడీలు షేక్ జంషేర్, డిజిటల్ అసిస్టెంట్ చక్రవర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండల కేంద్రమైన జరుగుమల్లిలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఎంపీడీఓ కె.జలజాక్షి ప్రారంభించారు. చింతలపాలెంలో క్రికెట్, జరుగుమల్లిలో వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఎంఈఓ లు బత్తుల నాగేద్రవదన్, డోలా శ్రీనివాసులు, పీడీలు ప్రసాద్, హెప్సీబా, శ్రీనివాసులు, నర్రా కోటేశ్వరరావు, రమేష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షించారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం-ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలను ఎంపీడీఓ రమణమూర్తి ప్రారంభించారు. కబడ్డీ జట్టు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మహిళల విభాగంలో విజేతగా కొండపి గ్రామ సచివాలయం-1 జట్టు, రన్నర్స్‌గా పెరిదేపి జట్టు, పురుషుల విభాగంలో విజేతగా మూగచింతల జట్టు, రన్నర్స్‌గా పెరిదేవి జట్టు నిలిచాయి. ఎంఇఓ-2 రామారావు, పీఈటీ రవికిరణ్, సచివాలయ సిబ్బంది పోటీలను పర్యవేక్షించారు.



పామూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీఓ నేతలు



జరుగుమల్లిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ జలజాక్షి



కొండపిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ రమణమూర్తి



పొన్నలూరులో పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు



సింగరాయకొండలో షటిల్ బాడ్మింటన్ విజేతలతో అధికారులు



కనిగిరిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ అబ్దుల్ గఫార్



వెలిగండ్లలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ, ఎంపీడీఓ



వల్లూరులో క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రత్యేకాధికారి నారదముని



మర్రిపూడిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ సుదీప



సీఎస్‌పురంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ



హనుమంతునిపాడులో బ్యాటింగ్ చేస్తున్న నేతలు



టంగుటూరులో క్రీడాకిట్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ చెంచుపున్నయ్య



పీసీపల్లిలో క్రీడలను ప్రారంభిస్తున్న ఆర్డీఓ ఇర్విన్

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



భోగి మంటల్లో విద్యార్థులు

కనిగిరి రూరల్: సంక్రాంతి సంబరాలను పట్టణంలోని డిగ్రీ కళాశాలల్లో వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో వ్యాసరచన, పాటలపోటీలు, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.ఉషారాణి, జయకుమారి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఏఎల్ఎన్ఎం ఎస్ వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. భోగి మంటలు, రంగుల ముగ్గుల హరివిల్లులు, పతంగులు ఎగరేయుట, కోలాట ప్రదర్శనలు తదితర పోటీలు జరిగాయి. విజేతలకు ప్రథమ బహుమతి చిరితోటి భార్గవి రూ.5,116, ద్వితీయ బహుమతి ఈర్ల స్పందనకు రూ.3,116, తృతీయ బహుమతి సి. విజయలక్ష్మి రూ.2,116 డైరక్టర్, కరస్పాండెంట్ రామన విజయ వెంకటేశ్వరరెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ప్రిన్సిపాల్ నారబోయిన వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు

పామూరు: సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ జక్కు సురేష్ అధ్యక్షతన ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశారు. పోటీలను ప్రిన్సిపాల్ జక్కు సురేష్‌రెడ్డి, అధ్యాపకులు పర్యవేక్షించారు. అధ్యాపకులు గుత్తి రమణయ్య, రవికాంత్, కృష్ణారెడ్డి, ఇసాక్ ప్రభాకర్, రాధిక, జబీనాహసన్, నాగభూషణం, బ్రహ్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

కనిగిరి రూరల్: అంధుల లిపి నిర్మాత, ఆశాజ్యోతి విద్యా ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. లూయిస్ శాంతి మార్గం అంధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో సంఘ అధ్యక్షుడు కె. మీరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యుడు గుత్తి శ్రీధర్, మానవతా సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్ సుబ్బారెడ్డి 10 మంది అంధులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఎంపీటీసీ చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.



అంధులకు నగదును ఇస్తున్న చైర్మన్ గఫార్, ఇస్కాన్ ప్రతినిధులు

ముగ్గుల పోటీలు విజయవంతం చేయండి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 12న జరిగే ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, తమ్మినేని సుజాత, దేవకి సత్యావతి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశీలించారు.

వైభవంగా ఎల్లమ్మతల్లి కొలుపులు



పొంగళ్లు పెట్టేందుకు ఉత్సవంగా వెళ్తున్న భక్తులు

పామూరు: మండలంలోని వీరభద్రాపురంలో గ్రామదేవత ఎల్లమ్మతల్లి కొలుపులు భక్తిశ్రద్ధలతో 5 రోజులపాటు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆఖరిరోజు బుధవారం భక్తులు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవంగా పొంగళ్లు పెట్టేందుకు ఉత్సవంగా ఆలయం వద్దకు తరలివెళ్లి పొంగళ్లు పెట్టారు. ఆలయంలో ఎల్లమ్మతల్లి మూలవిగ్రహమూర్తికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు పెట్టిన పొంగళ్లను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తికి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు.

రేపు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

పామూరు: పామూరు ఒకటో సచివాలయం ఆవరణలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు తెలిపారు. శైద్య వైద్య శిబిరానికి గతంలో వైద్యం చేయించుకున్నవారు, కొత్త రోగులు వచ్చి పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చన్నారు. వైద్య శిబిరానికి స్పెషలిస్ట్ వైద్యులతో పాటు కంటి వైద్యులు వస్తారన్నారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

మర్రిపూడి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మర్రిపూడి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిలా స్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. సీనియర్స్ విభాగంలో సుబ్బు టీమ్‌పై ఈగల్స్ జట్టు గెలుపొందింది. జూనియర్ విభాగంలో బొమ్మిరెడ్డి పల్లె, చీమకుర్తి జట్లు తలపడాల్సి ఉండగా చీమకుర్తి టీమ్ గైర్హాజరుకావడంతో బొమ్మిరెడ్డిపల్లె టీమ్‌ను బైగా ప్రకటించినట్లు నిర్వాహకులు పవన్, ప్రవీణ్, బాలు, శ్రీకాంత్, బ్రహ్మం, నరేంద్ర, వెంకటేష్, సాయి తెలిపారు.



మర్రిపూడి హైస్కూల్లో కబడ్డీ ఆడుతున్న జట్లు

క్రీడలతో ఐక్యత పెంపు

కనిగిరి రూరల్: క్రీడలు యువతలో ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని వాగుపల్లిలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకుల రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మూలే గోవిందరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ప్రకాశం, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రీడాకారులు లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. నిర్వాహకుడు వీరంరెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు ప్రథమ రూ.15,116, ద్వితీయ రూ 19,116, తృతీయ రూ 7,116 బహుమతులు మూలే రవీంద్రారెడ్డి, యాదగిరి మాల్యాద్రి, మూలే సురేష్‌రెడ్డి అందచేస్తున్నట్లు చెప్పారు. మేడం కృష్ణారెడ్డి, మూలే తిరుపతిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ముప్పూరి మల్లి, ముద్ద ప్రసంగి, నరేష్, బాబు రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

ఉపాధి పనులపై సమీక్ష

గుడ్లూరు: స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్‌లకు ఏపీఓ అబ్దుల్లా బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఫీల్డు అసిస్టెంట్‌లు, మేట్ల సహకారంతో ప్రణాళికాబద్ధంగా పనులు చేయించాలన్నారు. గ్రామ సభల ద్వారా గుర్తించిన పనులను యాప్‌లలో డౌన్‌లోడు చేసి ఉంటేనే ఆ పనులకు అనుమతులు వస్తాయని చెప్పారు. ఉద్యానవన పంటలు సాగుపై అన్ని గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జాబ్‌కార్డులు ఉన్న కూలీలందరికీ పనులు కల్పించాల్సిన బాధ్యత ఫీల్డు అసిస్టెంట్‌లదే అన్నారు.

క్లుప్తంగా

చర్మకారులకు చేయూత



చర్మకారులకు ముడిసరుకు, పరికరాలు అందచేస్తున్న గుత్తి శ్రీధర్, డాక్టర్ సుబ్బారెడ్డి

కనిగిరి రూరల్: మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఇస్కాన్ ఇంటర్నేషనల్ సభ్యుడు, మానవతా సంస్థ అధ్యక్షుడు గుత్తి శ్రీధర్, గౌరవాధ్యక్షుడు మార్కాపురం ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి చేతుల మీదుగా చర్మకారుల జీవనోపాధికి బుధవారం ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా గుత్తి శ్రీధర్, డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రోడ్డు పక్కన కూర్చొని జీవించే 12 మంది చర్మకారులకు తమ సొంత నిధులతో వారి జీవనోపాధికి ముడి సరుకులు, పరికరాలు ఒక్కొక్కరికి సుమారు రూ.5 వేల చొప్పున అందజేసినట్లు తెలిపారు. సంస్థ ప్రతినిధులు సోమిశెట్టి శ్రీనివాసులు, పసుపులేటి అరుణోదర్, మాంటిస్సోరి పిచ్చిరెడ్డి, ఉమాకాంత్, కేవీ రమణారెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

పీసీపల్లి: సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్సై కోటయ్య అన్నారు. మండలంలోని ప్రముఖులతో బుధవారం సమావేశం నిర్వహించారు. పండుగలను పురస్కరించుకొని గ్రామాల్లో కోడిపందేలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సొంత నిధులతో పారిశుధ్య పనులు

కనిగిరి రూరల్: పట్టణంలోని 18వ వార్డులో వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి తన సొంత నిధులతో బుధవారం పారిశుధ్య చర్యలు చేపట్టారు. మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉండటంతో వార్డుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిలిచాయి. దీంతో ప్రజలు అసౌకర్యానికి, ఇబ్బందులకు గురి కాకుండా తక్షణ చర్యగా వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి ప్రవేటు వ్యక్తులను పెట్టి వార్డులో, స్కూల్ జోన్స్ ఏరియాలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు షేక్.బుజ్జి

సీఎస్‌పురం(పామూరు): విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలని వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, కదిరి బాబూరావు వ్యవసాయ, ఉద్యానవన కళాశాలల డీన్‌లు డాక్టర్ ఎన్.త్రిమూర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్ అన్నారు. మండలంలోని కోవిలంపాడు సచివాలయంవద్ద బుధవారం జాతీయ సేవాపథకం ముగింపు నిర్వహించారు. ఎన్‌ఎస్ఎస్ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని కదరి బాబూరావు వ్యవసాయ, ఉద్యానవన కళాశాలల విద్యార్థులు 5 రోజులుగా ఎన్‌ఎస్ఎస్ కార్యక్రమ కన్వీనర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జనార్దన్ ఆధ్వర్యంలో కోవిలంపాడు గ్రామాన్ని దత్తత తీసుకుని విద్యార్థులు చేసిన సేవాకార్యక్రమాలు కొనియాడదగినవన్నారు.

క్షేత్రస్థాయిలోనే అన్య పదార్థాలు తొలగించాలి



క్యూరింగ్ పొగాకును పరిశీలిస్తున్న అధికారులు

పొన్నలూరు: పొగాకులోని అన్య పదార్థాలను క్షేత్రస్థాయిలోనే రైతులు గుర్తించి తొలగించాలని పొగాకు బోర్డు వేలం నిర్వాహణాధికారి చైన్ రామ్ మీనా సూచించారు. మండలంలోని ముప్పాళ్ల, శింగరబొట్లపాలెం, వెల్లటూరు గ్రామాల్లో బుధవారం క్యూరింగ్, గ్రేడింగ్ విధానంపై రైతులకు అవగాహన కల్పించి పొగాకు తోటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ వెంకటేష్, పొగాకు బోర్డు అధికారులు రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ బృందం తనిఖీలు

పొదిలి: విద్యుత్ అక్రమంగా వినియోగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ ఈఈ ఎస్‌డీ కరీం హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ విజిలెన్స్ ఈఈ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 45 బృందాలు దాడులు నిర్వహించాయి. 3621 గృహ సర్వీసులు, 113 వాణిజ్య సర్వీసులను తనిఖీలు చేసినట్లు అధికారులు చెప్పారు. 33 సర్వీసులు అధిక లోడు ఉపయోగిస్తున్నట్లు గుర్తించి రూ.1.77 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. అక్రమంగా విద్యుత్ వినియోగించుకుంటున్న 9 సర్వీసులను గుర్తించి రూ.లక్ష జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. తనిఖీల్లో డీఈ శ్రీనివాసరెడ్డి, దర్శి డివిజన్ డీఈలు, ఏఈలు, విజిలెన్స్ డీఈ, ఏఈ పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటండి

వెలిగండ్ల: ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలని ఎంపీపీ రామన మహాలక్ష్మి , ఎంపీడీఓ టి. సుకుమార్ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా సంబరాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీపీ రామన మహాలక్ష్మి మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి రాష్ట్రస్థాయిలో తగిన గుర్తింపు తీసుకొని రావాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఎంపీడీఓ టి.సుకుమార్, తహసీల్దార్ ఎన్ వాసు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతి రెడ్డి, ఎంఈఓ దాసుప్రసాద్, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): ఆడుదాం ఆంధ్ర పోటీలతో గ్రామీణ ప్రజల క్రీడా సత్తా వెలుగులోకి వస్తుందని తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ హెచ్ఎస్‌లో ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి క్రికెట్ పోటీలను బుధవారం వారు ప్రారంభించారు. జెడ్పీహెచ్ఎస్ నుంచి ప్రధాన వీధుల్లో ఆడుదాం ఆంధ్రా ర్యాలీ నిర్వహించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఎంఈఓ జె.ప్రసాదరావు, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, నారాయణస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, టీయూసీ చైర్మన్ మేకల బాలు యాదవ్, రాగసాని పుల్లయ్య, పీఎస్‌లు రాంప్రసాద్, జి.వాణి, దుర్గాప్రసాద్, పులి చంద్రశేఖర్, పీడీలు, పలువురు నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పామూరు: క్రీడల్లో సత్తా చాటేందుకు ఆడుదాం ఆంధ్రా ఒక వేదిక కావాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. పామూరుతోపాటు మండలంలోని మార్కొండాపురంలో జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అధ్యక్షతన ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి ఆటల పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ మండల స్థాయి పోటీలను వారు ప్రారంభించారు. ముందుగా పామూరులో సచివాలయం వద్ద నుంచి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, ఎంఈఓ జి.కరుణకుమారి, ఏఎంసీ వైస్ చైర్మన్ సెంట్రింగ్‌చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా రెండో విడత పోటీలను మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ కె.లలితలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. 14 సచివాలయ పరిధిలోని టీంలకు రెండో విడత మొదటి రోజు వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, ఏఓ క్రిష్టారావు, ఎంఈఓ ఎస్.రమణయ్య, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, గృహసారథులు కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ క్రీడాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరిగే క్రీడల్లో క్రీడాకారులు రాణించి ఉజ్వల భవిష్యత్ పొందాలని ఆకాంక్షించారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ క్రీడాకారులు ఆడుదాం ఆంధ్ర పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు దాసరి మురళీ కృష్ణ, సయ్యద్ రిజ్వానా ఖాలక్, కోఆప్షన్ సభ్యుడు గూడూరి అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరచాలి

టంగుటూరు: క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనపరచాలని డిప్యూటీ కలెక్టర్, కొండపి నియోజకవర్గ ప్రత్యేకాధికారి నారదముని ఆకాంక్షించారు. బుధవారం వల్లూరు జెడ్పీ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రికెట్ పోటీలను నారదముని, టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఎంఈఓ చెంచుపున్నయ్య ప్రారంభించారు. క్రీడా కిట్లు పంపిణీ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆటల పోటీలను కొనసాగించారు. కార్యక్రమంలో వల్లూరు పంచాయతీ కార్యదర్శి సర్వకుమార్, పీడీ వెంకట్రావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వల్లూరులో మర్లపాడు వీఎస్‌సీసీ టీం, కందుకూరు టీం మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించగా మర్లపాడు జట్టు విజయం సాధించింది.

మర్రిపూడి: ఆటల్లో గెలుపు ఓటములు సహజమేనని, అయితే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఎంపీడీఓ ఎస్.సుదీప పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ షుకూర్, జూనియర్ అసిస్టెంట్ రాఫా, పంచాయతీ కార్యదర్శి శ్రీను, పీఈటీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పామూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీఓ నేతలు

పీసీపల్లి: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆర్డీఓ జాన్ ఇర్విన్ అన్నారు. ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలను పీసీపల్లి, పెరయిర్లపాడు గ్రామాల్లో నిర్వహించారు. మండలస్థాయి పోటీలు నిర్వహించారు. పోటీలను ఆర్డీఓ ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడాకారులు బాగా రాణించి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఎంఈఓలు సంజీవ్, శ్రీనివాసరావు, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, బొర్రారెడ్డి ఉన్నారు.

పొన్నలూరు: పొన్నలూరులో బుధవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కల్పన, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, హెచ్‌ఎం వెంకట్రావు, పీడీ చిరంజీవిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి హరినారాయణ పాల్గొన్నారు.

సింగరాయకొండ: ఆడుదాం–ఆంధ్రా మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ షేక్ జమీఉల్లా ప్రారంభించారు. ఎంపీడీఓతోపాటు డిప్యూటీ తహశీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు షటిల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ పోటీల్లో సింగరాయకొండ గ్రామ సచివాలయం–3 జట్టు విజేతగా నిలిచింది. ఎంఈఓ బి.శివన్నారాయణ, పీడీలు షేక్ జంషీర్, డిజిటల్ అసిస్టెంట్ చక్రవర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండల కేంద్రమైన జరుగుమల్లిలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఎంపీడీఓ కె.జలజాక్షి ప్రారంభించారు. చింతలపాలెంలో క్రికెట్, జరుగుమల్లిలో వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఎంఈఓ లు బత్తుల నాగేంద్రవదన్, డోలా శ్రీనివాసులు, పీడీలు ప్రసాద్, హెప్సీబా, శ్రీనివాసులు, నర్రా కోటేశ్వరరావు, రమేష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షించారు.



జరుగుమల్లిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ జలజాక్షి



కొండపిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ రమణమూర్తి

కొండపి(సింగరాయకొండ): కొండపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం–ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలను ఎంపీడీఓ రమణమూర్తి ప్రారంభించారు. కబడ్డీ జట్టు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మహిళల విభాగంలో విజేతగా కొండపి గ్రామ సచివాలయం–1 జట్టు, రన్నర్స్‌గా పెరిదేపి జట్టు, పురుషుల విభాగంలో విజేతగా మూగచింతల జట్టు, రన్నర్స్‌గా పెరిదేపి జట్టు నిలిచాయి. ఎంఇఓ–2 రామారావు, పీఈటీ రవికిరణ్, సచివాలయ సిబ్బంది పోటీలను పర్యవేక్షించారు.



పొన్నలూరులో పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు



సింగరాయకొండలో షటిల్ బ్యాడ్మింటన్ విజేతలతో అధికారులు



కనిగిరిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ అబ్దుల్ గఫార్



వెలిగండ్లలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ, ఎంపీడీఓ



వల్లూరులో క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రత్యేకాధికారి నారదముని



మర్రిపూడిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ సుదీప



సీఎస్‌పురంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ



హనుమంతునిపాడులో బ్యాటింగ్ చేస్తున్న నేతలు



టంగుటూరులో క్రీడాకిట్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ చెంచుపున్నయ్య



పీసీపల్లిలో క్రీడలను ప్రారంభిస్తున్న ఆర్డీఓ ఇర్విన్

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



భోగి మంటల్లో విద్యార్థులు

కనిగిరి రూరల్: సంక్రాంతి సంబరాలను పట్టణంలోని డిగ్రీ కళాశాలల్లో వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో వ్యాసరచన, పాటలపోటీలు, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.ఉషారాణి, జయకుమారి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఏఎల్ఎన్ఎం ఎస్ వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. భోగి మంటలు, రంగుల ముగ్గుల హరివిల్లులు, పతంగులు ఎగరేయుట, కోలాట ప్రదర్శనలు తదితర పోటీలు జరిగాయి. విజేతలకు ప్రథమ బహుమతి చిరితోటి భార్గవి రూ.5,116, ద్వితీయ బహుమతి ఈర్ల స్పందనకు రూ.3,116, తృతీయ బహుమతి సి. విజయలక్ష్మి రూ.2,116 డైరక్టర్, కరస్పాండెంట్ రామన విజయ వెంకటేశ్వరరెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ప్రిన్సిపాల్ నారబోయిన వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు

పామూరు: సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ జక్కు సురేష్ అధ్యక్షతన ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశారు. పోటీలను ప్రిన్సిపాల్ జక్కు సురేష్‌రెడ్డి, అధ్యాపకులు పర్యవేక్షించారు. అధ్యాపకులు గుత్తి రమణయ్య, రవికాంత్, కృష్ణారెడ్డి, ఇసాక్ ప్రభాకర్, రాధిక, జబీనాహసన్, నాగభూషణం, బ్రహ్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

కనిగిరి రూరల్: అంధుల లిపి నిర్మాత, ఆశాజ్యోతి విద్యా ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. లూయిస్ శాంతి మార్గం అంధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో సంఘ అధ్యక్షుడు కె. మీరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యుడు గుత్తి శ్రీధర్, మానవతా సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్ సుబ్బారెడ్డి 10 మంది అంధులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఎంపీటీసీ చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.



అంధులకు నగదును ఇస్తున్న చైర్మన్ గఫార్, ఇస్కాన్ ప్రతినిధులు

ముగ్గుల పోటీలు విజయవంతం చేయండి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 12న జరిగే ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, తమ్మినేని సుజాత, దేవకి సత్యావతి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశీలించారు.

వైభవంగా ఎల్లమ్మతల్లి కొలుపులు



పొంగళ్లు పెట్టేందుకు ఉత్సవంగా వెళ్తున్న భక్తులు

పామూరు: మండలంలోని వీరభద్రాపురంలో గ్రామదేవత ఎల్లమ్మతల్లి కొలుపులు భక్తిశ్రద్ధలతో 5 రోజులపాటు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆఖరిరోజు బుధవారం భక్తులు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవంగా పొంగళ్లు పెట్టేందుకు ఉత్సవంగా ఆలయం వద్దకు తరలివెళ్లి పొంగళ్లు పెట్టారు. ఆలయంలో ఎల్లమ్మతల్లి మూలవిగ్రహమూర్తికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు పెట్టిన పొంగళ్లను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తికి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు.

రేపు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

పామూరు: పామూరు ఒకటో సచివాలయం ఆవరణలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు తెలిపారు. శైద్య వైద్య శిబిరానికి గతంలో వైద్యం చేయించుకున్నవారు, కొత్త రోగులు వచ్చి పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చన్నారు. వైద్య శిబిరానికి స్పెషలిస్ట్ వైద్యులతో పాటు కంటి వైద్యులు వస్తారన్నారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

మర్రిపూడి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మర్రిపూడి యూత్ ఫోర్స్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న జిలా స్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. సీనియర్స్ విభాగంలో సుబ్బు టీమ్‌పై ఈగల్స్ జట్టు గెలుపొందింది. జూనియర్ విభాగంలో బొమ్మిరెడ్డిపల్లె, చీమకుర్తి జట్లు తలపడాల్సి ఉండగా చీమకుర్తి టీమ్ గైర్హాజరుకావడంతో బొమ్మిరెడ్డిపల్లె టీమ్‌ను బైగా ప్రకటించినట్లు నిర్వాహకులు పవన్, ప్రవీణ్, బాలు, శ్రీకాంత్, బ్రహ్మం, నరేంద్ర, వెంకటేష్, సాయి తెలిపారు.



మర్రిపూడి హైస్కూల్లో కబడ్డీ ఆడుతున్న జట్లు

క్రీడలతో ఐక్యత పెంపు

కనిగిరి రూరల్: క్రీడలు యువతలో ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని వాగుపల్లిలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకుల రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మూలే గోవిందరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ప్రకాశం, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రీడాకారులు లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. నిర్వాహకుడు వీరంరెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు ప్రథమ రూ.15,116, ద్వితీయ రూ 19,116, తృతీయ రూ 7,116 బహుమతులు మూలే రవీంద్రారెడ్డి, యాదగిరి మాల్యాద్రి, మూలే సురేష్‌రెడ్డి అందచేస్తున్నట్లు చెప్పారు. మేడం కృష్ణారెడ్డి, మూలే తిరుపతిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ముప్పూరి మల్లి, ముద్ద ప్రసంగి, నరేష్, బాబు రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

ఉపాధి పనులపై సమీక్ష

గుడ్లూరు: స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్‌లకు ఏపీఓ అబ్దుల్లా బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఫీల్డు అసిస్టెంట్‌లు, మేట్ల సహకారంతో ప్రణాళికాబద్ధంగా పనులు చేయించాలన్నారు. గ్రామ సభల ద్వారా గుర్తించిన పనులను యాప్‌లలో డౌన్‌లోడు చేసి ఉంటేనే ఆ పనులకు అనుమతులు వస్తాయని చెప్పారు. ఉద్యానవన పంటలు సాగుపై అన్ని గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జాబ్‌కార్డులు ఉన్న కూలీలందరికీ పనులు కల్పించాల్సిన బాధ్యత ఫీల్డు అసిస్టెంట్‌లదే అన్నారు.